


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

గురువారం 31 జూలై 2025

పేజీలు - 08


# పరువు - ప్రతిష్ట

**జిల్లాలో జడ్పీటీసీ ఉప ఎన్నికలు అధికార కూటమికి, వైసీపీ పరువు ప్రతిష్టగా మారాయి. ఈ రెండు స్థానాలను నిలబెట్టుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంటే, ఎట్టి పరిస్థితుల్లో గెలుపొందాలని కూటమి ప్రయత్నిస్తోంది. కూటమిలోని ప్రధాన పార్టీ టీడీపీనే ఈ రెండు స్థానాల్లో పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూడా తన సత్తా ఏమిటో చాటుకునేందుకు బరిలో దిగుతోంది. బుధవారమే షెడ్యూలు విడుదల కావడంతో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆగస్టు 1న శుక్రవారం వరకు నామినేషన్ల ఘట్టం సాగుతుంది. ఈ ఎన్నికలు ఎదుర్కొనేందుకు వైసీపీ, టీడీపీలు వ్యూహాలకు పదునుపెట్టాయి. ఆ పార్టీల ముఖ్యనేతలు సమాలోచనల్లో మునిగిపోయారు. కాగా మొదటి రోజు పులివెందులకు 3, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానానికి 2 కలిపి మొత్తం 5 నామినేషన్లు దాఖలయ్యాయి.**

- రెండు స్థానాలను నిలుపుకునేందుకు వైసీపీ పాట్లు
- ఎలాగైనా గెలిచి సత్తా చాటాలని భావిస్తున్న టీడీపీ
- పులివెందుల నేతలతో ఎంపీ అవినాష్ సమావేశం
- ఒంటిమిట్ట టీడీపీ నేతలతో చమర్తి రాజు సమాలోచనలు
- మొదటి రోజు ఐదు నామినేషన్లు దాఖలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

వాస్తవానికి పులివెందుల జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి అకాల మృతితో ఇక్కడ ఎన్నిక అనివార్యమైంది. ఒంటిమిట్టలో జడ్పీటీసీగా ఎన్నికై చైర్మన్‌గా కొనసాగిన ఆకేపాటి అమర్‌నాథరెడ్డి గత ఎన్నికల్లో రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఈ స్థానం ఖాళీ అయింది. దీంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూలు విడుదల చేసింది. దీంతో అప్రమత్తమైన వైసీపీ, టీడీపీలు ఎన్నికలను ఎదుర్కొనేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే వైసీపీ ముఖ్యనేతలైన ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవిందరెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డిలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని మృతి చెందిన మహేశ్వరరెడ్డి కుటుంబసభ్యులకే అప్పగించారు. మహేశ్వరరెడ్డి తుమ్మల ఉమాదేవీ, లేదా ఆయన తనయుడు తుమ్మల హేమంత్‌రెడ్డిలో ఒకరిని పోటీకి దింపాలని వైసీపీ నిర్ణయించింది. ఒంటిమిట్ట స్థానానికి అభ్యర్థి ఎంపిక బాధ్యతను ఎమ్మెల్యే అమర్‌నాథరెడ్డికి కట్టబెట్టారు. నేడు అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశముంది. ఇక టీడీపీ కూడా పులివెందుల, ఒంటిమిట్టలో అభ్యర్థులను రంగంలోకి దింపాలని భావిస్తోంది. పులివెందుల నియోజక వర్గ ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి) ఇప్పటికే అభ్యర్థి ఎంపికలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఒంటిమిట్ట .. మిగతా 2వ పేజీలో

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక



2లో

## సీఎం పర్యటనకు పటిష్ట భద్రత!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



2లో

## ఎస్సీ ఎస్టీలు .... పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి!

### పారిశ్రామికవేత్తలు ఎదగాలి!




కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :

ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అవకాశాలను అందిపుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్. సురేష్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళ పారిశ్రామికవేత్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ అధికారి ఎస్.సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలని కోరారు. ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్సీ ఎస్టీ యూనిట్లు అన్ని రీయింబర్సమెంట్ పథకాలలో నమోదు చేసుకొని లబ్ధిపొందాలని..మిగతా 2పేజీలో

## కలమల్లలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పై కూటమి నాయకులు మధ్య ఘర్షణ



2లో

## గోపవరం మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎంఐజి లేఔట్ భూములు మా భూములంటూ ఆందోళన..



- హైవే పై బైఠాయించిన దళితులు..
- 50సంవత్సరాల నుంచి మాఅనుభంలో ఉన్న భూములు మాకే కావాలి..
- ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన చేసిన బాధితుడు..

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** గోపవరం మండలం శ్రీనివాసపురం ఏర్పాటు చేస్తున్న ఎంఐజి లేఔవుట్ భూముల మా భూములంటూ బుధవారం మడకలవారిపల్లె ఎస్సీలు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. 50 సంవత్సరాల నుంచి మాఅనుభంలోఉన్న భూములను గతంలో విధులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు మా అనుభవంలో ఉన్న భూమినిబంజార భూమి అని ఉన్నత అధికారులకు నివేదిక పంపడం వల్ల మా భూములు కోల్పోయామంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎస్సీ కులానికి చెందిన మాకు శ్రీనివాసపురం సమీపంలో ప్రభుత్వ భూములు మంజూరు చేస్తే అవి నిరుపయోగంగా ఉన్నాయంటూ రెవెన్యూ అధికారుల నివేదికల వల్ల మా వద్ద నుంచి లాక్కోవడం .. మిగతా 2వ పేజీలో

# ఎస్సీ ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి!

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రుణాలు ప్రయోజనాలను పొందేందుకు పూర్తి మద్దతు ఇవ్వడానికి బ్యాంకులు పారిశ్రామిక సంస్థలు ముందుకు రావాలన్నారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఇంట్రాక్షన్ జరిపి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఆంధ్ర తెలంగాణలలో అన్ని జిల్లాల వ్యాపార సంఘాలు ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకర్లతో మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. 75 కంటే ఎక్కువ ఎస్సీ ఎస్టీ ఎం ఎస్ ఎం ఈ అవగాహన సదస్సులలో పాల్గొని ఎస్సీ ఎస్టీ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఏం శ్రీనివాసమూర్తి, జాతీయ ఎస్సీ ఎస్టీ హబ్ సభ్యులు వసంత్,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరువు-ప్రతిష్ట

(మొదటి పేజీ తరువాయి)

స్థానం రాజంపేట నియోజక వర్గ పరిధిలో ఉండటంతో ఆపార్టీ పార్లమెంటు నియోజక వర్గ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజుకు అభ్యర్థి ఎంపిక బాధ్యతను కట్టబెట్టినట్లు సమాచారం. దీంతో ఎన్నిక రసవత్తరంగా మారే అవకాశం ఉంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ కూడా జడ్పీటీసీ ఎన్నికలలో పోటీ చేస్తోంది. పులివెందుల స్థానం నుంచి తుమ్మలూరు అనిల్ కుమార్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. మొదటి రోజు మొత్తం 5 నామి నేషన్లు దాఖలు కాగా అందులో పులివెందులకు 3 నామినేషన్లు, ఒంటిమిట్ట స్థానానికి 2 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో పులివెందులో వైసీపీ అభ్యర్థులుగా తుమ్మల ఉమాదేవి, తుమ్మల హేమంత్ రెడ్డి, అదేవిధంగా ఒంటిమిట్ట జడ్పీటీసీ అభ్యర్థులుగా జనసేన నుంచి రాటాల రామయ్య, కాంగ్రెస్ అభ్యర్థిగా పూల విజయ్ భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు.

**కార్యకర్తలతో నేతల సమావేశం..**

పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు కష్టపడి పని చేయాలని ఎంపీ అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. పులివెందుల వైసీపీ శ్రేణులతో మంగళవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమై గెలుపు ఆవశ్యకతను వివరించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులనే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు ఆయన ఎంపీ స్పష్టం చేశారు. అదే విధంగా ఒంటిమిట్టలో టీడీపీ నాయకుడు జగన్‌మోహన్‌రాజు ఆపార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ ఉప ఎన్నిక ద్వారా మనసత్తా చాటుకునేందుకు మంచి అవకాశం వచ్చిందని, ఈస్థానాన్ని గెలుపొంది సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌గా కానుకగా ఇవ్వా లని పిలుపునిచ్చారు. ఇలా వైసీపీ – టీడీపీలు ఈ స్థానాలను దక్కించుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఇరుపార్టీలకు ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకమే.

## కలమల్లలో సిమెంట్ రోడ్డు నిర్మాణం పై కూటమి నాయకులు మధ్య ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి)

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామం లో కృష్ణానగర్ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనుల్లో కూటమి నేతల మధ్య బుధవారం ఘర్షణ చోటుచేసుకుంది . ఒకే పార్టీకి చెందిన కూటమి నేతలు ఇరువురు ఘర్షణ పడి తోపులాట చేసుకున్నట్లు సమాచారం. స్థానికులు తెలిపిన వివరాల మేరకు డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్ సిఎస్ఆర్ ఫండ్ నిధుల నుంచి కలమల్ల గ్రామంలోని కృష్ణానగర్ కాలనీలో రాముడి గుడి వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తూ ఉన్నారు. ఈ పనులను కలమల్ల గ్రామ పంచాయతీ విజయ్ కృష్ణ (బాబు) పనులు చేస్తున్నారు. అయితే ఈ పనులను మేం చేస్తామంటూ కలమల్ల గ్రామానికి చెందిన డీలర్ రాంప్రసాద్ అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ వాతావరణం తోపులాట జరిగినట్లు తెలుస్తోంది. ఇద్దరు కూటమి పార్టీకి సంబంధించిన వారు కావడంతో మరల వారు రాజీ మార్గాన్ని ఎంచుకున్నట్లు అక్కడ స్థానికల నుంచి సమాచారం తెలుస్తోంది.

# గోపవరం మండలంలో ఏర్పాటు చేస్తున్న ఎంఐజి లేఔట్ భూములు మా భూములంటూ ఆందోళన





(మొదటి పేజీ తరువాయి)

దుర్మార్గమని వారు కన్నీటి పర్మితమయ్యారు. అధికారులు స్పందించి నిరుపేదలైన ఎస్సీలమైన మాకు మా భూములు మాకే కావాలి అంటూ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన చేసిన బాధితుడు ధర్నా ప్రధాన రహదారిపై ధర్నా చేస్తూ ఈ భూ వివాదం హైకోర్టులో ఉండగా రెవిన్యూ అధికారులు గత కొద్ది రోజుల నుంచి నిర్మాణాలు చేస్తూ అక్కడికి వెళ్లి నిర్మాణాలు చేయొద్దు అంటూ బ్రతమాలిన రెవెన్యూ సిబ్బంది తమపై దౌర్జన్యం చేశారని అందుకు నిరసనగా ఆందోళన చేపట్టడంతో ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అవడంతో విషయం తెలుసుకున్న ఉన్నత పోలీసు అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది స్పందించి వెంటనే ధర్నా నిర్వహిస్తున్న ప్రదేశానికి వెళ్లి వారికి నచ్చజెప్పి ఏవైనా మీ సమస్యలుంటే అధికారుల వద్దకు వెళ్లి పరిష్కరించుకోవాలని ఇలా ప్రధాన రహదారిపై ధర్నా చేయడం భావ్యం కాదని ఆందోళన విరమించి మీరు మండల రెవెన్యూ అధికారి వద్దకు వెళ్లి మీ సమస్యను పరిష్కరించుకోవాలి పోలీసులు సర్ది చెప్పి అక్కడి నుంచి వారిని ఆందోళన నుంచి విరమింపజేసి ట్రాఫిక్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

**ఈ విషయముపై గోపవరం మండల రెవెన్యూ అధికారిని వివరణ కోరగా..**

గోపవరం మండలం శ్రీనివాసపురం సమీపంలో గత వైసీపీ ప్రభుత్వంలో అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బద్వేల్ పరిసర ప్రాంతంలో నివసించు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కల నేర్చే నెరవేర్చేందుకు వైయస్ స్మార్ట్ సిటీ అనే పథకంలో భాగంగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గోపవరం మండలం రెవెన్యూ అధికారులు శ్రీనివాసపురం సమీపంలో నిరూప యోగంగా ఉన్న ప్రభుత్వ భూమిదాదాపుగా 34 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించారు. అనంతరం ఆ భూమిని పేద ప్రజల సొంత ఇంటి నిర్మాణం కలల సహకార కోసం అన్నమయ్య కార్బన్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఎమ్ఐ జి లేఔట్ ను ఏర్పాటు చేస్తుండగా 50 సంవత్సరాల క్రిందట మడకలవారిపల్లె ఎస్సీలకు ప్రభుత్వ భూమిని కేటాయించారని ఆ భూములు 50 సంవత్సరాల నుండి మా అనుభవంలో ఉందని గతంలో వారూ ధర్నాలు నిర్వహిస్తూ పలు విధాల జగనన్న స్మార్ట్ సిటీ పనులను అడ్డుకోవడంతో వారితో ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులు చర్చించి గతంలో పట్టాలు పొందిన వారికి ఆ భూమికి బదులు వేరే ప్రదేశంలో ఇస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని.

భూములు కోల్పోయిన బాధితులకు గోపవరం మండలం రెవెన్యూ అధికారులు గోపవరం ప్రాజెక్ట్ కాలనీ 2 వద్ద 50 సెంట్లు అదేవిధంగా బేతాయపల్లెసమీపంలో ఒక ఎకర మంజూరు చేసి నష్టపోయిన బాధితులకు పొజిషన్ సర్టిఫికెట్లు కూడా మంజూరు చేసినట్లు గోపారం గోపవరం మండల రెవెన్యూ అధికారి రెడ్డి త్రిభువన్ రెడ్డి తెలిపారు. మా సిబ్బంది మడకలవారిపల్లెఎస్సీలపై దౌర్జన్యం చేయలేదని ఆయన ఈ సందర్భంగా నేటి దినపత్రికసూర్య ప్రతినిధికి ఫోను ద్వారా తెలిపారు.

# సీఎం పర్యటనకు పటిష్ట భద్రత!

### కడప విమానాశ్రయం నుండి జమ్మలమడుగు, గండికోట వరకు భద్రతా ఏర్పాట్ల పరిశీలన





**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** ఆగస్టు 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. అన్ని రకాలుగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలిసి.. జమ్మలమడుగు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా కడప విమానాశ్రయంతో పాటు జమ్మలమడుగు మండల పరిధిలోని అంబవరం గ్రామపంచాయతీ సమీపంలో ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు గ్రామాన్ని చేరుకుని, అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభ నిర్వహించే ప్రాంతాల్లో ఏర్పాట్లను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల మేరకు పాటించాల్సిన నియమాలపై అధికారులకు సూచనలు, సలహాలు జారీచేశారు. అనంతరం సాయంత్రం.. ముఖ్యమంత్రి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించే నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో.. భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఎఎస్ఎల్ లో భాగంగా.. గండికోట పర్యాటక క్షేత్రాన్ని చేరుకుని.. అక్కడి హెలిప్యాడ్‌ను, ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించి. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగునీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కడప ఎయిర్ పోర్టు నుండి ముఖ్యమంత్రి ప్రయాణించే రోడ్డు మార్గం వెంట ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, బద్వేలు, కడప ఆర్డిఓలు సాయిశ్రీ, చంద్రమోహన్, జాన్ ఇర్విన్, స్థానిక యువనాయకులు భూపేష్ రెడ్డి, సీఎం సెక్యూరిటీ అధికారులు, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత కడపకు గురువారం రానున్నారు. జిల్లాలో గురు, శుక్రవారాల్లో రెండ్రోజుల పాటు ఆమె పర్యటించనున్నారు. ముందుగా, అనంతపురం నుంచి రోడ్డు మార్గాన గురు వారం ఉదయం 11.30 గంటలకు పులివెందులలోని టీడీపీ కార్యాలయానికి ఇన్చార్జి మంత్రి సవిత చేరు కుంటారు. అక్కడ టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జమ్మలమడుగుకు చేరుకుంటారు. ఆగస్టు 1న జమ్మలమడుగులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై అధికారులతో ఇన్చార్జి మంత్రి సవిత సమీక్షించనున్నారు. అనంతరం జమ్మలమడుగులోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి కడపలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ చేరుకుని బస చేస్తారు. మరుసటి రోజు శనివారం జమ్మలమడుగులో జరగబోయే సీఎం చంద్రబాబునాయుడు కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొనబోతున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఏసుప్రభు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఐకి వినతి పత్రం అందజేసిన కోలా



**తొండూరు, మేజర్‌న్యూస్:** మల్లెల ఘాట్ రోడ్‌లో ఉన్న ఏసుక్రీస్తు శిలు వలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయంగా తెలుసు కున్న దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్, పాస్టర్ల అసోసియేషన్ సంఘం వారు బుధవారం పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, తొండూరు ఎస్సైని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తొందరగా అరెస్టు చేయాలన్నారు. మతకల్లోహాలు లేపేందుకే గుర్తుతెలియని వ్యక్తులు ఈ విధం గా చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని కోరారు. ప్రశాంత్, ఈ కార్యక్రమంలో కిషోర్ నిర్వాహకుడు యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెరుగుతుంది

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి

**కమలాపురం, మేజర్‌న్యూస్:** పచ్చి రొట్టె ఎరువులతో భూమిని కలియ దున్నడం వలన చేనుకు అవసరమైన ఎరువులు అంది భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు. బుధవారం గంగవరం మరియు విబరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో మినుము మరియు వరి పంటలను వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు, ఈ పంటలలో సాగు పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యమును గూర్చి రైతులకు వివరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చౌడు భూములలో జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట పైర్లు లేదా పి ఎం డి ఎస్ విత్తనాలు, పెంచి 40 రోజుల వయసుగల పచ్చిరొట్ట మొక్కలను కాడ పలుచగా ఉన్నప్పుడు కలియదున్నటంవలన చేనుకు అవసరమైన మూడవ వంతు ఎరువు అంది భూసారం పెరుగుతుందని తెలిపారు దానివలన చౌడు తీవ్రత తగ్గుతుంది దమ్ము చేసిన తరువాత మంచి నీటిని పెట్టి రెండు మూడు సార్లు నీరు బయటకు తీసివేయాలనారు చౌడును తట్టుకునే రకాలైన ఎం సి ఎం 100, 103 లను సాగు చేయాలి 20- 30 రోజుల వయసు నారు నాటాలి తరచూ మంచి నీటితో పొలంలోని నీటిని మార్చుతూ ఉండాలని తెలిపారు. మెట్ట నారుమడులు చౌడు భూములలో నారుమడులు దుక్కి దిన్నిన తరువాత వరి సాగులో లేత ఆకులు తెల్లగా పాలిపోయినట్లయితే ఇనుప దాతులోపంగా గుర్తించి దాని నివారణకు లీటర్ నీటికి 20 గ్రాముల అన్నబేది మరియు రెండు గ్రాముల నిమ్మ ఉప్పు కలిపి పిచికారీ చేసుకుని ఇనుము దాతులోపాన్ని సవరించుకోవాఛన్నారు.. వరి పైరులు కొసలు తుంచి నాటడం వలన కాండంతొలుచు పురుగు గుడ్డు దశ నుండి నివారించుకోవచ్చు. నారు ప్రతి రెండు మీటర్లకు 30 సెంటీమీటర్ల కాలిబాటలు విధిగా ఉండేటట్లు తీసుకోవాలనారు. సిఫారసు చేసిన నత్రజనిని మూడు సమభాగాలుగా మొదటిసారి నాటడానికి ముందు రెండవసారి పిలకల దశలో ఆఖరుగా అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి. పొటాష్ ను సగభాగము మొదటి దఫలో



మిగతా సగాన్ని అంకుర ఏర్పడే దశలు వేసుకోవాలనారు. ప్రధాన పొలంలో కలుపు నివారణకు నాట్లు వేసిన మూడు నుంచి ఐదు రోజులలోపు పలుచగా నీరు పెట్టి ఎకరానికి 1.25 లీటర్ల బుటాక్లోర్ లేదా 400 ఎమ్ ఎల్, ప్రీటిలాక్లోర్ లేదా బైసల్ఫ్యూరాన్ మిథైల్ ం ప్రీతిలాక్లోర్ గుళికలు నాలుగు కిలోల చొప్పున సమంగా పడేలాగా ఎకరానికి 20- 25 కిలోల ఇసుకతో కలిపి చల్లుకోవాలనారు. మినుము వేరుశనగ వరి వంటి ఏ పంటలలోనైనా ఎకరానికి 20 జిగురు అట్టలు మొక్కలకి ఒక అడుగు ఎత్తులో పెట్టాలి. వీటి ద్వారా రసం పీల్చే పురుగులు ఉధృతిని రైతు తెలుసుకొని పురుగుమందుల పిచికారిని చేపట్టవచ్చునారు పచ్చ దోమ తామర పురుగు పేనుబంక వంటి రసం పీల్చే పిరుగుల నివారణకు తగిన మోతాదులో అవసరమైన వరకే మందులను పిచికారి చేసుకోవాలని తెలిపారు. మిట్ట పొలాలలో వర్షపు నీటి సంరక్షణ కొరకు రైతులు తమకున్న పొలంలో వాలును బట్టి పొలంలో పడిన వర్షం నీరంతా చేరే పల్లపు ప్రాంతంలో చిన్నపాటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది స్వరూప ఇందిర, గ్రామ వ్యవసాయ సహాయకుడు సందీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బీమా పథకాల పైన అవగాహన కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు డ్వాక్రా మహిళ సభ్యులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన బీమా పథకాల పైన అవగాహన కార్యక్రమాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. మండల సమాఖ్య కార్యదర్శి గా ఉంటూ అకాలమరణం చెందిన కుమారి నామిని వెంకట శెట్టికి ప్రధాన మంత్రి జీవన జ్యోతి ఇన్సూరెన్స్ క్లెయిమ్ 2 లక్షల రూపాయలను యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగిరెడ్డి మరియు మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడి 70 సంవత్సరాలు లోపు బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పథకంలో నమోదు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు కానీ ఆకస్మిక మరణాలు జరిగినప్పుడు గానీ ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రతి డ్వాక్రా మహిళా కుటుంబాన్ని ఇన్సూరెన్స్ లో కవర్ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులు కమ్యూనిటీ కోఆర్డి నేటర్లు మండల సమాఖ్య అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం ప్రింట్ మీడియా కమిటీ ఎన్నిక



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో నూతన కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా కమిటీ నందు నూతన అధ్యక్షులుగా జి. శ్రీనివాసులు మైదుకూరు (ఆంధ్రజ్యోతి విలేఖరి) అనంతరం గౌరవ అధ్యక్షులుగా యపరాల వెంకటసు బ్బయ్య, సాయంకాలం ఉపాధ్యక్షులుగా బ్రహ్మంగారిమఠం (ఆంధ్రప్రభ విలే కరి) లక్కినేని శిఖామణి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ట్రెజరరి చొక్కా సునీల్ (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు రెడ్డి (సూర్య) కమిటీ నందు ఎన్నుకోవడం జరిగింది. మండలం నుండి ఎన్నుకోబడిన లక్కినేని శిఖామణి మండలంలోని విలేకరుల తరఫున శుభాకాంక్షలు.

## పరివర్తనలో మార్పు రావాలి

### హెడ్మాస్టర్ సస్పెండ్ పై డిఈఓ విచారణ



కమలాపురం మేజర్‌న్యూస్

మద్యం సేవించి పాఠశాలకు వెళ్లిన పెద్దచెప్పలి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఓబుల్ రెడ్డి సస్పెండ్ పై జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సంసుద్దీన్ మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు, ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వెంటనే స్పందించి ప్రధానోపాధ్యాయుడుని సస్పెండ్ చేయడం జరిగింది, విచారణ అధికారిగా డీఈఓ ను నియమించారు, ఆ మేరకు ఉపాధ్యాయులతో డిఇఓ వివరాలు సేకరించారు, ఈ సంఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా తప్పు చేసినప్పుడు వారిలో పరివర్తన వచ్చి మళ్లీ ఈ తప్పు చేయకుండా ఉండాలన్నారు, విద్యార్థులకు విద్యా బుద్ధులు చెప్పి మంచి విలువలను నేర్పాలని వారినిభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు, అలాంటిది ఇలాంటి తప్పులు చేస్తే శిక్ష పడక తప్పదు అన్నారు, ఇలాంటివి మళ్లీ పునరావతం కాకుండా ఎవరైనా ఉపాధ్యా యులు చెడు అలవాట్లు ఉన్నట్లయితే అవి మానుకొని ఇది ఒక గుణపాఠంగా తీసుకోవాలన్నారు, మంచి మార్గంలో నడిచి విలువలను పాటించాలన్నారు, ఈ సంఘు టనపై మళ్లీ సమగ్ర విచారణ ఉంటుంద న్నారు..



## హరి ఓంకార్ ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రెడ్డి సంఘం అధ్యక్షులు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :**

దువ్వూరు మండల పరిధిలోని మనేరాంపల్లె గ్రామానికి చెందిన కోటా ప్రసాద్ రెడ్డి సహోదరుడు కోటా రామాంజనేయులు రెడ్డి, ధర్మపత్ని శివ జ్యోతి ల కుమారుడు హరి ఓంకార్ ఈశ్వర్ రెడ్డి బుధవారం మొదటి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. హరి ఓంకార్ ఈశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమానికి అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి హాజరై బాలునికి అక్షింతలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రసాద్ రెడ్డి బంధువులు మిత్రులు,పాల్గొన్నారు.



## బిజడ్పీటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

### తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం పులివెందుల జడ్పీటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బుధవారం కడపలోని జిల్లా పరిషత్ ఆఫీసు నందు నామినేషన్ వేసిన తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశానుసారం కడప జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎస్ డి విజయ జ్యోతి మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి సూచనల మేరకు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కరతాల ధ్వనుల మధ్య హట్టహాసంగా నామినేషన్ వేసిన తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఇంచార్జి సింగం.శివమోహన్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు శంకర్ రెడ్డి, ఓబులేష్ యాదవ్,తడితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కౌన్సిలర్లు తెలిపే అంశాలు పరిష్కారంలో జాప్యం ఎందుకు - మున్సిపల్ కౌన్సిలర్లు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కౌన్సిలర్లు తెలిపే అంశాలు పరిష్కారంలో అధికారులు జాప్యం ఎందుకు చేస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండా లోని 15 అంశాలలో 14 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించగా, 1 అంశం రద్దు చేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పారిశుద్యం మెరుగు పరిచేందుకు మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని, మురుగునీటి కాల్వలు శుభ్రం చేయడం, కాలువలో ఆయిల్ బాల్స్ వేయడం, దోమల నివారణ మందు పిచికారీ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను వర్షాకాలంలో రోగాలు బారిన పడకుండా కాపాడాలని కోరారు. అధికారులు చొరవ చూపుతామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ లో మేనేజర్, అసిస్టెంట్ కమిషనర్, ఆర్ఓ స్థానాలు భర్తీ చేయాలని వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ రవి చంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## షేక్ నాగిన్ భాష కుటుంబాన్ని పరామర్శించిన బీటెక్ రవి

### అధైర్పడవద్దు పార్టీ అండగా ఉంటుంది



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరియు రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి మరియు హచ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా తమ్ముడు షేక్ నాగిన్ భాష మరణించిన సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి ) ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని పార్టీ గాని మేము గాని ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్లగారి భాస్కర్ రెడ్డి టి ఎన్ టి యూ సి ఖాసీం వల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### గోడపత్రాల ఆవిష్కరణ




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆగస్టు 30, 31 వ తేదీలలో కడపలో లో జరుగుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మూడవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా మాజీ జిల్లా నాయకులు సిపిఐ నియోజకవర్గ నిర్మాణ బాధ్యులు ఎంవి సుబ్బారెడ్డి , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియుఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు మరియమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు టి. అనసూయ, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాల గంగమ్మ,సరళ ఆశాలకు పిలుపునిచ్చారు. బుదవారం ఏఐటియుసి పట్టణ కార్యాలయంలో ఆశా యూనియన్ ఎర్రగుంట్ల శాఖ సమితి ఆధ్వర్యంలో గోడపత్రాలను ఆవిష్కరించి అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత 17 సంవత్స రాలుగా ఆశా కార్యకర్తల సమస్యల పైన అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కడపలో నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, అంతవరకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించటం జరిగిందన్నారు. యూనియన్ చేసిన పోరాటాల ఫలితంగా 2018లో టిడిపి ప్రభుత్వం మూడు వేల రూపాయలకు వేతనం పెంచారని, గత వైసిపి ప్రభుత్వం ఆశాల వేతనం పదివేలకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వయోపరిమితి 62 సంవత్సరములకు పెంపు, గ్రాడ్యుటీ లక్ష యాభై వేలు, మెటర్నరీ సెలవులు ప్రకటించటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశాల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన వాటికి జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా కార్యకర్తల సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ నిర్ణయించబోవు మహాసభలను జిల్లాలోని ఆశా కార్యకర్తలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ నాయకులు మీనాక్షి, శ్యామల, భూలక్ష్మి, నజ్మా,సరోజ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** యర్రగుంట్ల మండల పరిధిలో చిలమకూరు గ్రామ పంచాయతీ యందు గల అంగన్వాడీ కేంద్రాలను ఎంపీడీవో వెంకటరమణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందికి తగు సూచనలు మరియు గ్రామ ప్రజలు పారిశుధ్యము గురించి వివరించి చెత్తను రోడ్ల మీద పారవేయకుండా ప్రభుత్వము వారు ఇచ్చిన డబ్బాల యందు నింపి పంచాయతీ యందు పనిచేయు గ్రీన్ అంబాసిడర్ లకు అందజేసి గ్రామ పంచాయతీ స్వచ్చతకు సహకరించాలని తెలియజేశారు.

## తప్పిపోయిన యువతి ఆచూకీ లభ్యం




**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని ముద్దం వారి పల్లె గ్రామానికి చెందిన సగిలి సర్వేశ్వరరావు భార్య వేళాంగిణి ఫిర్యాదు మేరకు స గి లి శశికళ 17 సం అనే మహిళ అదృశ్యమైందని కలసపాడు ఎస్సై ఎల్ తిమోతి ఈనెల 26న కేసు నమోదు చేశారు వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రెడ్డి చర్ల గ్రామానికి చెందిన స గిలి శశికళ 17 స వాళ్ళ అమ్మమ్మ బా గా లేదని ముద్దవారిపల్లెకు పోయి వస్తానని చెప్పి వాళ్ళ అమ్మమ్మ దగ్గర ఉండి మూడు రోజుల తర్వాత ఇంటికి వెళ్తానని చెప్పి రెడ్డిచర్లకు వెళ్లకుండా ఎక్కడికి వెళ్ళిందో తెలియక చుట్టుపక్కల వెతికి చూశారు అయితే అమ్మాయి మైదుకూరు సావిశెట్టిపల్లె తదితర గ్రామాల్లో వాళ్ళ బంధువులు స్నేహితుల ఇళ్లల్లో ఉండి పేపర్లో ప్రకటన వచ్చేసరికి అది చూసి కలసపాడు పోలీస్ స్టేషన్లో బుధవారం వచ్చి నేను ఎక్కడికి పోలేదు మా బంధువుల ఇంట్లోనే ఉండినానని తెలియజేసింది కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోత అమ్మాయి తల్లి వేళాంగిణి నీ పిలిపించి అమ్మాయిని అప్పజెప్పారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ కానిస్టేబుల్ శీను తదితరులు పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్లో ప్రజలకు రుచికరమైన ఆహారం అందించాలి

### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్ లో ఉన్న అన్న క్యాంటీన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అకిస్మకంగా తనకి చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచనలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపా యలకే సంతృప్తికరమైన రుచికరమైనఆహార పదార్థాలు అందజేసేలా లక్షలాది రూపాయలు వేచించి నిధులువేసిస్తున్నారని వారికి కాబట్టి నిర్వాహ కులు అన్నా క్యాంటీన్లో తినేందుకు వచ్చే పేద ప్రజలకు శుభ్రతల నడుమ రుచికరమైన ఆహార పదార్థాలు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన తెలి పారు అనంతరం అన్నా క్యాంటీన్లో ఆహార పదార్థాలు తినేందుకు వచ్చిన ప్రజలతో ముచ్చటించి ఆహార పదార్థాల నాణ్యత గురించి వారిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అన్నాక్యాంటీన్ పరిశుభ్రముగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి విజయరావు



**బద్వేల్ ( గోపవరం) మేజర్‌న్యూస్ :** రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గోపవరంమండల వ్యవసాయ అధికారి విజయరావు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపవరం మండలం లోని బేతయపల్లి లొ పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం ను బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు వారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి సుప్రియ వర్మీకాంపోస్ట్ గురించి వివరించారు అలాగే ఏడిఏ గారు వివిధపథకాల గురించి వివరించారు మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవా కేంద్రం లలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లొ ఏఈఓ లు ఓబయ్య, విజయ్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# చదువుతోనే బాలికలు వెలుగొందాలి

## వల్లూరు కేజీబీవీ సందర్శన - విద్యార్ధులతో భోజనం చేసి వసతులపై సమీక్ష - జిసిడిఓ రూతు ఆరోగ్య మేరీ



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జెండర్ కోఆర్డినేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ ( జిసిడిఓ ) రూతు ఆరోగ్య మేరీ బుధవారం సందర్శించారు, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించి విద్యార్ధుల వసతులపై వివరంగా అడిగి తెలుసుకున్నారు, వసతులు విద్య పరిసరాల్లోని పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకుని మధ్యాహ్న భోజనాన్ని అక్కడే విద్యార్ధులతో కలిసి చేశారు, భోజనం రుచిగా పరిశుభ్రంగా ఉందని ప్రశంసించారు, అనంతరం విద్యార్ధులతో మమేకమైన జిసిడిఓ ప్రిన్సిపాల్ నసీం మునిషా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్ధులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని ఆ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు, చదువు ప్రతి ఒక్కరికి ముఖ్యమని, ఆడపిల్లలు చదివి తమ కుటుంబం, సమాజానికి గర్వకారణంగా మారాలని తెలిపారు, చదువుతో బాలికలు ఎదిగే మార్గంలో ప్రభుత్వం అన్ని విధాలుగా తోడుంటుందని తెలిపారు, అనంతరం జిసిడివో ను కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలు కలిసి సన్మానించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు..



# సాంప్రదాయబద్ధంగా భాగవతపఠనం

## దిగ్విజయంగా రెండవ రోజు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం లో బుధవారం రెండవ రోజు భాగవత పఠనం విజయవంతంగా ప్రారంభమైంది. వాటిలో భాగంగా ముందుగా ఉదయాస్తమాన స్వామివారికి విశేష పూజలు ప్రత్యేక అలంకారంలో స్వామి వారు భక్తుల దర్శనమిచ్చారు. ఈ భాగవతం కార్యక్ర మంలో పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వ హనలో దాతలు గ్రామస్థుల అధ్యర్యంలో భాగవత సప్త హ పఠనం శ్రవణం యజ్ఞం కొనసాగు తున్నది. ఈ కార్యక్రమం లో భాగవత పండితులు పాల్గొని విజయ వంతం చే యాలని నిర్వహుకు లు కోరారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు

# ప్రత్తి పంట లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడిని పొందండి

## వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని అచ్చువెల్లి గ్రామ రైతు సేవ కేంద్రం లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణతోనే అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. ప్రత్తి పంట వేసిన 60 రోజుల నుంచి పంటలో కాయ తొలిచే పురుగు ముఖ్యంగా గులాబీ రంగు పురుగు రాకమునుపే ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా వేప నూనె కషాయము అదేవిధంగా లింగాకర్షణ బుట్టలు ఎకరానికి 4 చొప్పున ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా పురుగు ఆశించినచో ప్రోపోనోపాసు మందు ప్రతి లీటర్ కి రెండు ఎంఎల్ చొప్పున పిచికారి చేసుకోవాలి లేదా థయోడికార్బ్ ఒక లీడర్ నీటికి 1.5 గ్రాముల మందును లేదా క్వినాల్ పాస్ ఒక లీటర్ నీటికి 2.5 ఎంఎల్ మందును పిచికారి చేసుకోవాలన్నారు. ఒకవేళ పంట చివరి దశలో ఉన్నట్లయితే పురుగు నివారణకు లాంబ్డా సైహలాత్రిన్ ఒక లెటర్ నీటికి 1ఎంఎల్ చొప్పున పిచికారి చేసుకున్నట్లయితే పురుగుల ఉధృతిని నివారించవచ్చు అని తెలిపారు. అదేవిదంగా ప్రత్తిలో రసం పీల్చు పురు గుల నివారణకు ఎకరానికి 10 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలు మరి యు నీలం రంగు జిగురు అట్టలు వాడాలన్నారు. రసం పీల్చు పురుగుల ఉధృతి ని బట్టి ఒక లీటర్ నీటికి 2 ఎమ్ ఎల్ పిఫ్రొనిల్ లేదా ఇమిడాక్లోప్రిడ్ ఒక లీటర్ నీటికి 0.4 ఎమ్ ఎల్ కలిపి పిచికారీ చేయాలని తెలిపారు ఈ కార్య క్రమం లొ అచ్చువెల్లి వ్యవసాయ అసిస్టెంట్ సాయి ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.



# కల్పతరు హైట్స్ అపార్ట్మెంట్స్ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వైఎంఆర్ కాలనీలోని సాయిరాం అపార్ట్మెంట్స్ పక్కన కల్పతరు హైట్స్ అపార్ట్మెంట్స్ భూమి పూజ కార్య క్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,అన్నవరం సుదర్శన్ రెడ్డి ,ధనియాల రాఘవరెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



## - పాటించాల్సిన పద్దతులు జాగ్రత్తలపై వివరణ

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్ధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్థానిక నారాయణ విద్యా సంస్థల ఛైర్మన్ కె.నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం అగ్నిమాపక ప్రాంతీయ అధికారి భూపాల్ రెడ్డి నారాయణ పాఠశాలను సందర్శించారు. అనంతరం విధ్యార్ధులకు అగ్ని ప్రమాద సమయాల్లో తీసుకోవాల్సిన పద్దతులు, జాగ్రత్తలపై వివరించారు. అలాగే వంట గ్యాస్ సిలిండర్ పేలిన సందర్భంలో పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అగ్నిమాపక ప్రాంతీయ అధికారి తమ పాఠశాలను సందర్శించడం సంతోషకరమని విద్యా సంస్థల ఛైర్మన్ నారాయణ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు లో బిసి భవన్ ఏర్పాటు చేయాలి

## కడప జిల్లా ఇన్చార్జి, బీసీ మినిస్టర్ సవితమ్మని కోరిన రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నాగరాజు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరులో బీసీల జనాభా అత్యధికంగా ఉన్నారని బీసీల సంక్షేమం అభివృద్ధి కొరకు ఇక్కడ బిసి భవన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు కోరారు. బుధవారం కడప జిల్లా ఇన్చార్జి, బీసీ మినిస్టర్ సవితమ్మని కలిసిన ఆయన ఈ విషయమై మాట్లాడారు. చాలా సంవత్సరాలుగా ప్రొద్దుటూరు లో బి సి భవన్ కోసం డిమాండ్ చేస్తున్నామని, బీసీలకు న్యాయం చేయడం కోసం ఇక్కడ బీసీ భవనం కు ప్రభుత్వం స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను 50 శాతం పైగా పెంచాలని మంత్రి ని కోరారు. అదే విధంగా ప్రొద్దుటూరులో బీసీలకు రాజకీయంగా ఉన్నత పదవులనుకల్పించాలని కోరారు.



ఇందుకు మంత్రి స్పందిస్తూ ఈ విషయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ప్రజా చైతన్య సమైక్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, పెన్నా నగర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తోలుబొమ్మను భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి బహుకరించిన కళాకారుడు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** నిమ్మలకుంట తోలుబొమ్మను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి తోలుబొమ్మ కళాకారుడు. బహుకరించరు. బుధవారం పులివెందుల పట్టణంలోని శాసనమండలి సభ్యులు గృహం నందు నిమ్మలకుంట తోలుబొమ్మను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి బహుకరించిన ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మ కళాకారుడు కుల్లాయప్ప.,శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం మండలం, నిమ్మలకుంట గ్రామంలోని తోలుబొమ్మ కళాకారులైన దలవాయి కులాయప్ప, దలవాయి శివమ్మలకు హస్తకళల విభాగంలో ఇటీవలనే జాతీయ అవార్డులను పొందారు. ఢిల్లీలో జరిగిన హస్తకళల ప్రదర్శనలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, కొడుకులు .ఈ తోలుబొమ్మ కళాకారులకు జాతీయస్థాయిలో అవార్డులు లభించడం పట్ల శాసనమండలి సభ్యులు శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అంతరించిపోకుండా ఇలాంటి కలలను కాపాడుకుంటూ శ్రీకృష్ణ చరిత విశ్వరూప హనుమాన్ వంటి కళాఖండాలను రూపొందించి ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి వాలి స్ఫూర్తితో యువత ప్రాచీన కళలను కాపాడుకునే చొరవ తీసుకోవాలని శాసనమండలి సభ్యులు ఆకాంక్షించారు. దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చి నందుకు వారిని ప్రశంసించారు. అనంతరం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దలవాయి శివమ్మకు ప్రతి షాత్మకపద్మశ్రీ అవార్డు ఎంపికకు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు.



# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని అందుకు నిదర్శనం సింగపూర్ సంస్థలు పెట్టుబడులని ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్బాషా తెలిపారు, బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రం అభివృద్ధిలో ఎనుకబడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకు చంద్రబాబు పడుతున్న కష్టమే కారణమని ఈ రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో కంపెనీలు పెట్టడానికి పెట్టుబడు దారులు ముందుకు రావడం చూసి , వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికి వారి పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు అంటూ దుష్ప్రచారం చేయడం ఎలా ఉందంటే " రాత్రంతా రామాయణం విని ఉదయాన్నే సీతకు రాముడు ఏమవుతాడు అన్నట్లుందనారు సూపర్ సిక్స్ పథకాలు చెప్పిన విధంగా ఒక్కొకటి నెరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకెళ్తుతుందానారు ,అమరావతి అభివృద్ధి , గంజాయి , డ్రగ్స్ లేకుండా , శాంతిభద్రతలను కాపాడుతూ , ప్రతినెలా ఒకటో తారీకు పింఛన్ , అనుకున విధంగా పంపిణీ చేస్తున్నారన్నారు పేదవారి ఆకలి తీర్చేందుకు అన్నక్యాంటిన్ పెట్టి ఐదు రూపాయలకే ఎంతో మంది ఆకలి తీరుస్తున్నారనారు , ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటె అంత మందికి తల్లికి వందనము ఇచ్చారన్నారు, ఆగస్టు నెలలో అన్నదాత సుఖీభవ , మహిళలకు ఉచిత బస్సు , ఇవ్వబోతున్నారనారు రాష్ట్ర ప్రజలు "ఇది మంచి ప్రభుత్వం" అనిపించుకుంటూ ప్రగతి పాదంలో ముందుకు దూసుకెళ్తుందనారు గతంలో మీరు ఏమిచ్చారో, ఏమివ్వలేదో, ఎవరెవరికి ఇచ్చారో రాష్ట్ర ప్రజలకు తెలుసనారు , ఉచిత పథకాల పేరిట రాష్ట్రంలో మీరు చేసిన అవినీతి పనులు , భూ కబ్జాలు ,లిక్కర్ స్కాం , గంజాయి , స్మగ్లింగ్ , రేషన్ బియ్యం దరి మళ్లించడం , చెప్పుకుంటే మీ పార్టీలోని నాయకులకు ఉన్నంత అవినీతి చరిత్ర దేశ చరిత్రలో ఎవ్వరికి లేద. నారు. గతంలో మీ ప్రవర్తన చూసి ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చినారు , అయినా మిలో మార్పు రాకపోగా ఇప్పటికి మీడియా ముందు మా ప్రభుత్వం వచ్చాక రప్పా ,రప్పా , ఎగరేసి తన్నుతాం , సప్త సముద్రాల అవతల ఉన్న లాక్కొస్తాము , అసభ్య పదజాలంతో మాలాడుతూ రెచ్చిపోతున్న మిమ్మల్ని చూసి ఈ సారి 10 సీట్లు తన్ని 1 సీటు ఇచ్చేల ఉన్నారనారు ఈ కార్యక్రంలో బీసీ నాయకులు శంకర్ యాదవ్ , రమణా రెడ్డి , ఓబుల్ రెడ్డి , పాల్గొన్నారు

## 3న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి అండర్ 14 - 16 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల 3 ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ఆట స్థలము ప్రొద్దుటూరులో అండర్ 14 విభాగంలో బాలబాలికలకు ట్రియాథ్లోన్ (ఏ) 60 మీ, లాంగ్ జంప్, హైజంప్, ట్రియాథ్లోన్ (బి) 60 మీ, లాంగ్ జంప్, బ్యాక్ త్రో, ట్రియాథ్లోన్ (సి) 60 మీ, లాంగ్ జంప్, 600 మీ, కిడ్స్ జావెలిన్ అండర్ 16 విభాగంలో బాల బాలికలకు 60, 600 మీటర్ల లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో క్రీడలలో పందెములు నిర్వహించబడునని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై. అహ్మర్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు నెల 9,10,11వ తేదీలలో బాపట్లలో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక చేయబడుతారని వివరించారు. ఇందులో 12 సంవత్సరాల వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెనని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయన్నారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 సంప్రదించాలని తెలిపారు.

## రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక హోమస్పేట 4 రోడ్స్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ ను తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవేంద్ర రెస్టారెంట్ మంచి రుచికరమైన వంటలతో అభివృద్ధి చెందుతూ లాభాలలో నడుచుకోవాలని రాఘవేంద్ర ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దివ్యాంగుల శిబిరానికి హాజరుకండి

### పెండ్లిమర్రి ఇంచార్జ్ ఎంపీడీవో

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 03.08.2025 న మధ్యాహ్నం రెండు గంటల నుండి సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ (కాన్పూర్ ) దివ్యాంగుల, మరియు వయో వృద్ధుల కొరకు సహాయ పరికరాలు అందించుటకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. దివ్యాంగులు శిబిరమునకు తీసుకొని రావలసిన పత్రములు... ఆధార్ కార్డు,, యు డి ఐ డి కార్డు/ రసీదు,సదరం వైద్య ధృవీకరణ పత్రము,, రేషన్ కార్డు లేదా ఆధార్ ధ్రువీకరణ పత్రము,, రెండు ఫోటోలు, వారి మొబైల్ నెంబర్ వయో వృద్ధులు శిబిరమునకు తీసుకు రావలసిన పత్రములు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రము,నాలుగు ఫోటోలు,మొబైల్ నెంబర్ దివ్యా ంగులు, వయోవృద్ధులు ఎవరికి ఏ పరికరం అవసరమో గుర్తించి ఎంపిక చేయడం ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం.. ఈ శిబిరంలో అప్పటికప్పుడు సహాయ పరికరములు ఇవ్వబడవు.. గుర్తించబడిన లబ్ధి దారులకు పరికరాల పంపిణీ తేదీ వారి వారి మొబైల్ నెంబర్ ద్వారా తెలియ చేయుదురని పెండ్లిమర్రి మండల ఇన్చార్జి ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు.

## తాతిరెడ్డి పల్లె గ్రామంలో భరత్ కుమార్ సూసైడ్



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని తాతిరెడ్డి పల్లె గ్రామంలో బుధవారం ఉదయం విషాదం చోటు చేసుకుంది. ఎర్ర మేకల భరత్ కుమార్, (23) తన ఇంటిలో ఎవరు లేని టైంలో ఫ్యానుకు ఉరి వేసుకొని సూసైడ్ చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఎర్ర మేకల జయరాములు, భార్య గంగమ్మ వారికి, కూతురు భారతి, ఆమెకు పెళ్లయింది, కుమారుడు భరత్ కుమార్, చిన్న వయసులోనే చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులు బంధువులు శోకసముద్రలు అయ్యారు.పోలీసుల వివరాల మేరకు అతనికి కొన్నాళ్ల నుంచి కండ్లు సరిత కనిపించక పోవడంతో హాస్పిటల్లో చుట్టూ తిరగలేనని ఆలోచనతో నా చావుకు ఎవరూ బాధ్యులు కారు, నా చావుకు నేనే కారణమని లెటర్ రాసి చనిపోయినట్టు హెడ్ కానిస్టేబుల్ రైటర్ రాజు,తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు కేసు నమోదు చేసి బాడీని పోస్టుమార్టం కు పులివెందుల ఏరియా హాస్పి టల్‌కు పంపించినట్టు పోలీసులు తెలిపారు.

## వై.వి.యు అధ్యాపక సంఘానికి నూతన కార్యవర్గం

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం అధ్యాపక సంఘానికి నూతన కార్యవర్గం ఎన్నిక అయినట్టు ఎన్నికల నిర్వహణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి ప్రకటించారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యుల అంగీకారం మేరకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. అధ్యక్షులుగా వృక్ష శాఖ ఆచార్యులు ఎ. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఎమ్ ఎమ్ వినోదిని, ఉపాధ్యక్షులుగా ఆచార్య ఎల్ మాధవి, డాక్టర్ వి.రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ కె. మృత్యుంజయ రావు, కోశాధికారిగా డాక్టర్ జయంతి కాశ్యప్ ఎన్నుకోబడ్డారు. పాలక మండల సభ్యులుగా డాక్టర్ ఎ.శ్రీధర్ బాబు, ఆచార్య మెర్సీ విజేత, డా.వి.వి. వెంకట్రాం, డాక్టర్ వర ప్రభాకర్, డాక్టర్ అను ప్రసన్న, డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ వి.లాజర్, డాక్టర్ గంజి పార్వతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రొద్దుటూరు లోని వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యా పకుల నుండి ఒక సంయుక్త కార్యదర్శి, ఒక పాలక మండలి సభ్యులు ఉంటారని తెలిపారు. ఈ కార్యవర్గం రెండేళ్ల కాల పరిమితి తో పని చేస్తాయన్నారు.

## షేక్ సుల్తానాకు రసాయన శాస్త్రంలో డాక్టరేట్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర పరిశోధకురాలు షేక్. సుల్తానాకు వై.వి.యు డాక్టరేట్ ప్రకటి ంచింది. రసాయన శాస్త్ర శాఖ ఆచార్యులు ఎన్.సి. గంగిరెడ్డి పర్యవేక్షణలో "డి.పై.ఎ.టైప్ స్మాల్ ఆర్గానిక్ మాలిక్యుల్స్ ఫర్ ఆప్టోఎలక్ట్రానిక్ అప్లికేషన్"అనే అంశం పైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని విద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. ఉపకులపతి మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం పరిశోధన గ్రంధాన్ని పరిశీలించి డాక్టరేట్ కు అర్హత ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు వై.వి.యు పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కె.ఎస్వీ. కృష్ణారావు డాక్టరేట్ నోటిఫికేషన్ జారీ చేశారు. షేక్ సుల్తానా రాసిన 8 పరిశోధన పత్రాలు జాతీయ, అంత ర్జాతీయ పత్రికల్లో ప్రచురించారు. డాక్టరేట్ అందుకున్న షేక్ సుల్తా నాను వై వి యు వి సి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ,ప్రిన్సిపల్ ఆచార్య టి .శ్రీనివాస్, రసాయన శాస్త్ర శాఖ అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

## వీధి కుక్కల బారి నుండి కాపాడాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోవీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలి అదేవిధంగా బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ చిన్నారులు, ప్రజలపై దాడులు చేస్తున్న వీధి కుక్కలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడని నిరసిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచారిస్తూ వివిధ పనుల కొరకు వీధులలో తిరుగుతున్న ప్రజలపై పిల్లలపై వీధి కుక్కలు పెద్ద ఎత్తున దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ వీధి కుక్కలను నియంత్రించడంలోని గాని కుక్కలను పట్టణ వెలుపలికి తరలించడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం వైఫల్యం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలపై అధిక పనులు విధించడంలో మరియు ముక్కు పిండి పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఖజానాకు జమ చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రతినిత్యం కుక్కకాటుకు భలే ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ లేదని కుక్క కాటు గురై సందర్భంగా కమిషనర్ గారు హడావుడి చేసి కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత ప్రతి అధికన వీధి కుక్కలను నియంత్రించుటకు అవసరమైన చర్యలను చేపట్టడం లేదని వారు విమర్శించారు. డివిజనల్ మెజిస్ట్రేట్ గా తమరు జోక్యం చేసుకొని పట్టణ ప్రజలు పిల్లలు కుక్క కాటు వలన వచ్చే రేబిస్ వ్యాధి బారిన పడకుండా మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు వీధి కుక్కల శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని వారు. స్పందించిన ఆర్డీవో గారు పట్టణంలో కుక్క కాటు వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని ఈ సమస్య పరిష్కరించుటకు మున్సిపల్ కమిషనర్ గారితో సంప్రదించి తగు ప్రణాళికలు రూపొందించి వీధి కుక్కలను నియంత్రించుటకు తగు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు,సోమేసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీప్రభుత్వ సలహాదారుడు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయితీ బాల్ రెడ్డి పల్లె గ్రామంలో జరిగిన బీరం వెంకటరెడ్డి కుమారుడు బీరం రామసుబ్బారెడ్డి మౌనిక ల వివాహానికి మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిఁచారు. ఈ కార్యక్రమంలో టేకురుపేట సర్పంచ్ రమణారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఎన్పీసీఐ లింకింగ్ చేసుకోండి

## - ఎంపీడీవో రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు నగదు బదిలీ కోసం ఎన్పీసీఐ లింకింగ్ చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో స్వభాభవనంలో మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది, పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతున్న వినియోగదారులు పోస్టల్ డిపార్ట్మెంట్లలో అకౌంట్ ఓపెన్ చేసుకొని ఎన్ పి సి ఐ లింకింగ్ చేసుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు చాలామందికి ఉపాధి హామీ కూలీల డబ్బులు జమ కాలేదని తెలియజేస్తున్నారని, వారందరూ పోస్టల్ డిపార్ట్మెంట్లో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని సూచించారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండలంలోని పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోతన నివాసం వద్దకు వచ్చిన నాయకులు,కార్యకర్తలు, ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.బిఅలాగే రైతులకు సంబంధించి నీటి సమస్యలను తీర్చడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కంపచెట్లు, పిచ్చి మొక్కలు అనుకుంటే పొరపాటే

### ఆర్ అండ్ బి కార్యాలయం ముందు గుంతలను పూడ్చండి సారూ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ముందు భాగంలో కంపచెట్లు పిచ్చి మొక్కలు, దర్శనమి స్తుంటాయి. కనీసం మూడు నుండి నాలుగు అడుగుల లోతులో ఈ చెట్లు పెరిగి ఉన్నాయి. పొరపాటున వాహనాలు ఈ ప్రదేశంలో ఓవర్ టెక్ చేసిన ఎడల పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు సైతం కోల్పోవచ్చు. కడప నుండి మన రాజధాని అమరావతికి ఈ రోడ్డు మార్గాన వెళ్లాల్సి ఉంది. ఈ రోడ్డు మార్గాన ప్రతిరోజు వందలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు ఫైర్ ఆఫీస్ నుండి మలకత్తువ వరకు చేయాలి. ఈ పనుల్లో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ఇరువైపులా అక్కడక్కడ గుంతలు తీయడం జరిగింది. హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు గుంతలు పూడ్చడం మరిచిపోయారు. ఆర్ అండ్ బి అధికారులు కానీ కాంట్రాక్టర్ గాని అటువైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం గమ నార్హం. ప్రమాదాలు జరగక ముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# స్వామిత్వ విధి విధానాల పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహనా



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సభ భవనంలో బుధవారం డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు స్వామిత్వ విధి విధానాలు స్వామిత్వ కార్యక్రమంలో వాడవలసిన సాంకేతిక యంత్రములు,డేటా వివరాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు స్వామిత్వ నమోదులో పాటించాల్సిన విధివి ధానాల గురించి తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ శిక్షణ తరగతులు టిఓటిగా పవన్ కుమార్ రెడ్డి,శివాలపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు స్వామిత్వా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# కరణంవారిపల్లె మండల పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు





**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లింగారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ( కరణం వారి పల్లె) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మరుగు దొడ్లు లేకపోవడంతో విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నారని తల్లిద ండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోఉన్నవి పాడైపోయి నిరుప యోగంలో ఉన్నాయని, విద్యా ర్థులు బయటకు వెళ్తే చుట్టు పొలాలు ఉండ టంతో విష పురుగులు ఉంటాయని భయాందోళన చెందు తున్నారు. ఈ పాఠశాలకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమణారెడ్డి రావడంతో విద్యార్థుల సంఖ్య పెరిగిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని బాల బాలికల కు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రానున్న కాలంలో పాఠశాలల్లో చదివే పరిస్థితులు లేవని కనీస అవసరాలకు సంబంధించి బల బాలికలకు అత్యవసరమైన మరుగు దొడ్లు లేనందువల్ల సదరు పాఠశాలను పరిశీలించి విద్యార్థుల భవిషత్ కోసం గట్టి భద్రతా చర్యలు తీసుకొని మరుగు దొడ్లు వెంటనే ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# యాంత్రీకరణ పథకం ద్వారా రైతులు పంటల సాగులో ఖర్చులను తగ్గించుకోవచ్చు

### గొల్లలగూడూరు "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని నిర్వహించిన ఏ.ఓ



**వేముల మేజర్‌న్యూస్ :** యాంత్రికరణ పథకం ద్వారా పంటల సాగులో ఖర్చులు తగ్గించుకొని మంచి దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేష్ పేర్కొన్నారు.వేముల మండల పరిధిలోని స్థానిక గొల్లలగూడూరు గ్రామంలో బుధవారం ఉదయం రైతులతో కలిసి "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని ఏ.ఓ ఓబులేష్ నిర్వహించారు.అందులో భాగంగా మాట్లాడుతూ పంట పొలాలలో తగు మందులు పిచికారి చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరిస్తూ కలుపు,తెగులు మరియు పురుగు పెరుగుదల ఉత్పరకాల్లో చేపట్టవలసిన చర్యలు గూర్చి తెలిపారు.అలాగే మినుములో వచ్చే పల్లాకు తెగులు, ఆకుమచ్చ తెగులు నివారణకు ఎక్సా కొనసాల్ లేదా ప్రొపికోనజల్లు 2 ఎం.ఎల్ లో ఒక ఆఫ్ లీటర్ వాటర్ కలిపి పిచికారి చేయాలనీ, వేరుశనగలో పైరులో కలుపు నివారణకు విత్తిన 16 రోజుల తర్వాత హిమాజి తీపిర్ 10 శాతం 250 ఎం.ఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలనీ ఆయన రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఏఈఓ సురేష్,రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లె యూసీఐఎల్ ప్రాసెసింగ్ పద్ధతులను సందర్శించిన ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ విద్యార్థులు

**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం లోని స్థానిక తుమ్మలపల్లి ఉన్నటువంటి యూసీఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)లో జరుగుతున్న అణుశక్తి విభాగం డిఏఈ 75వ ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగంగా బుధవారం ఉదయం ఆర్కే వ్యాలీ ఆర్.జి.యు.కె.టి (రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం) కెమికల్ ఇంజనీరింగ్ విభాగ విద్యార్థులు మరియు అధ్యాపకులు సందర్శించారు.అందులో భాగంగా సుమన్ సర్కార్,విజయ్ కుమార్,డా.విపిన్ కుమార్ శర్మ లు మాట్లాడుతూ..యురేనియం పరిశ్రమలో జరుగుతున్న ప్రాసెసింగ్ పద్ధతులు ,ఆధునిక సాంకేతికత,భద్రత ప్రమాణాలపై విద్యార్థులకు ఉపయోగకరమైన అవగాహన లభిస్తుందని,అకాడెమిక్ పరిజ్ఞానాన్ని పరిశ్రమల వాస్తవ అనుభవాలతో అనుసంధానించేందుకు ఇది ఒక మంచి వేదికగా నిలిచిందనీ తెలిపారు.అలాగే విద్యార్థులకు యురేనియం ఖనిజాన్ని ప్రాసెస్ చేసే వివిధ దశలను ప్రత్యక్షంగా వారు చూపించారు. అంతేకాకుండా ఈ సందర్శన విద్యార్థులకు మర్చిపోలేని అనుభవంగా ఉంటుందని,ఇది పరిశ్రమ–అకాడెమిక్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందన్నారు.అణుశక్తి విభాగం డీఏఈ తమ ప్లాటినం జూబిలీ




సంవత్సరంలో తీసుకుంటున్న చర్యలలో ఇది ముఖ్యమైనదనీ ఇలాంటి కార్యక్రమాలు యువతలో శాస్త్రీయ,వ్యూహాత్మక రంగాల్లో ఉద్యోగ అవకాశాలపై ఆసక్తిని పెంచి,అణుశక్తి మరియు సాంకేతిక అభివృద్ధిలో భారత్ స్వయంపూర్ణత సాధించే దిశగా తోడ్పడతాయన్నారు.అయితే ఈ యురేనియం ప్రాసింగ్ సందర్శనలో తమకు సహరించిన యూసీఐఎల్ అధికారులకు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వసుదేవ్ రెడ్డి,ఎల్.రాజేష్,వంశీ కృష్ణ,హిమాంశు తివారి,ఎన్.వి.రాజేష్,అంజత్ అలీ,జి. సౌజన్య,డా.బి.చంద్ర శేఖర్,డా. ఎం.సురేష్ కుమార్,హెచ్. శేషగిరి రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి జెడ్పిటిసి స్థానం మహేష్ కుటుంబానికె

## నామినేషన్ వేసేందుకు సిద్ధం గెలిపించి ఆదరించండి - జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రానున్న జడ్పిటిసి ఎన్నికలలో వైసిపి తరఫున మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి కేటాయించడం జరిగిందని నామినేషన్ వేసేందుకు సిద్ధంగా ఉన్నారని గెలిపించి ఆదరించాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందుల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పులివెందుల స్థానిక జడ్పిటిసి ఎన్నికకు సంబంధించి మీడియా సమావేశంలో మాట్లాడారు. గతంలో వైస్సార్సీపీ తరపున గెలిచిన మాహేశ్వరరెడ్డి ఆకస్మిక మరణంతో ఖాళీ అయిన జడ్పీటీసీ స్థానానికి మాహేశ్వరరెడ్డి సతిమణి తుమ్మల ఉమాదేవికి లేదా ఆయన కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డి ఇద్దరిలో ఒకరికి సీటు కేటాయించడం జరుగుతుంది అని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబసభ్యులకు సీటు కేటాయించండం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగా మండలనాయకులతో చర్చించి మహేశ్వరరెడ్డి కుటుంబానికే సీటు ఇవ్వాలని ఏక వాక్య తీర్మానము చెయ్యడం జరిగింది. అలాగే అన్ని పార్టీలు సహకించాలని కోరారు.నామినేషన్ కు సంబంధించి రేపు లేదా ఎల్లుండి నామినేషన్ కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. సహకరించిన వైస్సార్సీపీ మండల నాయకులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ని కలిసిన పార్టీ పదవులు పొందిన వ్యక్తులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప పార్లమెంటు సభ్యులు వై.ఎస్ అవినాష్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచనల మేరకు కొత్తపల్లె పంచాయతీ ప్రకాష్ నగర్ వైసీపీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణకి పొద్దుటూరు మండల జనరల్ సెక్రటరీగా అవకాశం కల్పించిన సందర్భంగా బుధవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉప్పర మురళి, చౌడం రవి, ఏపీ పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంభం వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్.కె రసూల్ గౌస్, యువ నాయకులు కంచి నాగేంద్ర, బండి పుల్లయ్య, మహేష్ బాబు, దస్తగిరి భాష తదితరులు పాల్గొన్నారు. చెన్నమరాజుపల్లె నాయకులు వై.యస్.ఆర్.సి.పి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం చెన్నమరాజుపల్లె గ్రామ పంచాయితీకి సంబంధించిన బాగ్దాద్ షరీఫ్ ని జిల్లా మైనారిటీ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా, నశ్యం రవిశంకర్ ని మండల బిసి సెల్ జనరల్ సెక్రటరీ గా, నశ్యం భాస్కర్ ని మండల పార్టీ సెక్రటరీ గా, పేరం శాంతి లక్ష్మిని ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా, ఒంగలి ఓబులమ్మని మహిళా విభాగం కమిటీ సెక్రటరీగా, అజరయ్య ని సోషల్ మీడియా వింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించిన విషయంలో ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యులు, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డికి, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డికి, పార్టీ నాయ కులకు, కార్య కర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నశ్యం. వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, నారాయణ, గంగయ్య, నారాయణ, వెంకట పతి, జయరాముడు, యేసు దాసు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో ఎస్‌హెచ్‌జిలు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళికలను తయారుచేయాలి



**వేముల మేజర్‌న్యూస్ :** వేముల మండలం వ్యాప్తంగా ఉన్నటు వంటి ప్రతి ఎస్‌హెచ్‌జి (స్వయంసహాయక బృందాలు)లు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళి కలను తయారు చేయాలనీ మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు.బుధవారం ఉదయం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు మరియు మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకి ఏపీఎం ఆంజనేయులు "గ్రామ శ్రేయస్సు స్థితిస్థాపకత ప్రణాళిక" శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా ఏపిఎం మాట్లా డుతూ...డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాల హక్కు ప్రణాళిక,డ్వాక్రా మహిళలకు జీవనోపాదుల ప్రణాళిక,పబ్లిక్ గూడ్స్ అండ్ సర్వీసెస్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్ ప్రణాళిక,సామాజిక అభివృద్ధి ప్రణాళిక,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన మొదలైన అంశాలపైన అవగాహన కల్పిస్తూ..ప్రతి గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోనూ గ్రామ సమాఖ్యలలోను గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళికలను తయారుచేసి అక్టోబర్ 2 తేదీన ప్రతి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ అధ్యక్షతన జరిగే గ్రామసభ లో డ్వాక్రా మహిళలు పాల్గొని గ్రామప ంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చాలని కోరారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన గ్రామీణ జీవనోపాధుల మెరుగుదలకు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు గ్రామ శ్రేయస్సు స్థితి స్థాపకత ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం మాస్టర్ ట్రైనర్ జ్యోతి మాట్లాడుతూ. .గ్రామపంచాయతీలో జరిగే గ్రామ సభలో డ్వాక్రా మహిళలు పాల్గొని మహిళలు గుర్తించిన సమస్యలు మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చర్చ జరిపి ఆమోదించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు జైపాల్, గంగరాజు, నాగేశ్వరి, కోన హరికృష్ణ,మండల మహిళా సమాఖ్య అకౌం టెంట్ చిన్న రెడ్డి, డ్వాక్రా మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు ప్రింట్ మీడియా అధ్యక్షులుగా జి. శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షులుగా ఆంధ్రజ్యోతి విలేకరి జి. శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మైదుకూరు పట్టణం ప్రొద్దుటూరు రోడ్డులోని ఏ1 సురేష్ మినీ ఫంక్షన్ హాల్ లో ప్రింట్ మీడియా విలేకరుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మైదుకూరు నియోజవర్గ ప్రింట్ మీడియా జనరల్ బాడీ ని ఎన్నుకోవడం జరిగింది. అలాగే ప్రధాన కార్య దర్శిగా మైదుకూరు నేటిదినపత్రిక సూర్య రిపోర్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసుల రెడ్డిని, గౌరవ అధ్యక్షులుగా (సాయంకాలం ) యాపరాల వెంకటసుబ్బయ్యను నియమించడం జరిగింది. ట్రెజరరీగా చొక్కం సునీల్ ( ఆంధ్రప్రభ) మైదుకూరు, ఉపాధ్యక్షులుగా బ్రహ్మానందరెడ్డి, బ్రాంచ్ మేనేజర్ (సూర్య), ఖాజీపేట, భూమిరెడ్డి రవి కళ్యాణ్, మైదుకూరు, కొప్పరపు. వెంకటసుబ్బయ్య, మైదుకూరు, నాగేష్, బ్రహ్మంగారిమఠం, సింగ్ (వార్త) దువ్వూరు,వెంకటస్వామి (ఆంధ్రప్రభ) చాపాడు, శిఖామణి, (ఆంధ్రప్రభ )బ్రహ్మంగారిమఠం,పోకల సుబ్బరాయుడు,(వార్త) మైదుకూరు. వీరితోపాటు పలువురు సహాయ కార్యదర్శులు, కార్య దర్శులుగా ఎంపిక చేయడం జరిగింది. అనంతరం జి శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో ప్రింట్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క విలేకరికి అన్ని విధాల సహాయ సహకరాలు అందిస్తూ, విలేకరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విలేకరుల న్యాయపరమైన సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మైదుకూరు నియోజకవర్గ ప్రింట్ మీడియా అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని చాపాడు, కాజీపేట, బ్రహ్మంగారిమఠం, దువ్వూరు మరియు మైదుకూరు మండలాల ప్రింట్ మీడియా విలేకరులు అందరు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చేందుకు ప్రజా దర్బార్

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :**పులివెందుల నియోజకవర్గంలో బుధవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి పలు వినతులను సమస్యలను అడిగి తెలుసుకుంటూ వెంటనే స్పందించి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా పరిష్కార మార్గం చూపించి, మరికొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్కరూ సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, గత ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగని వాటికి కూడా పరిష్కార మార్గాలు చూపించడం జరుగుతుందని, ప్రజలకు అధికారులకు సమస్యలు ఎదురైనప్పుడు తన ఇంటి తలుపు ఎప్పుడైనా తట్టవచ్చునని, ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, టిడిపి నాయకులు జ్ఞానేశ్వర్, రామచంద్ర, ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన బీటెక్ రవి

### రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాలి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ నాయకుడు సారెడ్డి గంగాధర్ రెడ్డి నూతన ఎరువుల దుకాణంను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) మరియు టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎరువుల దుకాణంలో కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, మందులు అందజేయాలని రైతులకు ఎరువులు, మందులు కొరత లేకుండా చేయాలని రైతన్నల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.లి ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు, దేవిరెడ్డి సంజీవ రెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి రెడ్డి, తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి అమర్, కొరియర్ ప్రసాద్, తొండూరు మిద్దె మురళి, అగ్రికల్చర్ ఏవో చెన్నారెడ్డి, దుకాణదారుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఉచిత శిక్షణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఆగస్టు15వ తేదీ నుండి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాలెం గురుమూర్తి రెడ్డి మరియు జిల్లా నైపుణ్య అధికారి విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా శిక్షణ ఇచ్చి అనంతరం ఉపాధి కల్పించడం ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అభ్యర్థులు కనీసం పదో తరగతి, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పాస్ అయ్యి, 18 సంవత్సరాల వయసు పైబడిన నిరుద్యోగ యువతీ యువకులు అందరూ అర్హులని తెలిపారు. మరింత సమాచారం కోసం 8886297300 అనే నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు